వరి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 10 : దేశాయిపేట్ గ్రామ శివారులో ఎండాకు తెగుళ్లు సోకిన వరి పంటలను ఏఈవో దత్తేశ్వరీ రైతులతో కలిసి పరిశీలించారు. 'తెగుళ్లతో దిగులు' అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. పంటలను పరిశీలించిన ఏఈవో తెగుళ్లు నివారణకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఎండాకు తెగుళ్లు సోకిన వరి పంటకు ఎకరానికి కిలో చొప్పున కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 250 ఎంఎల్ చొప్పున పిచికారీ చేయాలని, వ్యవసాయాధికారుల సూచనల మేరకే మందులు వాడాలని సూచించారు. మండలంలోని దేశాయిపేట్, ఇబ్రహీంపేట్, రాంపూర్, బోర్లం, జక్కల్‌దాని తండా, కొల్లూరు తదితర గ్రామాల్లో ఎండాకు తెగుళ్లు సోకి పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిరికొండ, సెప్టెంబర్ 10: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ ఏఐకేఎంఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు, బ్రిడ్జిలు, రోడ్లు దెబ్బ తిన్నాయని పేర్కొన్నారు. దెబ్బ తిన్న పంటలకు ఎకరానికి రూ. 25 వేలు అందించాలని, రోడ్లు, బ్రిడ్జిలకు వెంటనే వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు గంగారెడ్డి, బాగారెడ్డి, రాజన్న ఉన్నారు.

'ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి' విజయవంతం చేయాలి

సిరికొండ, సెప్టెంబర్ 10 : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.రమేశ్ పిలుపునిచ్చారు. సిరికొండలో గ్రామపంచాయతీ కార్మికులు తమ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోను అడిగినందుకు కార్మికుల పట్ల అసభ్యకరంగా మాట్లాడినందుకు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సాయిరెడ్డి, కార్మికులు రాజలింగం, బొర్రన్న, సాయిలు, సాయవ్వ, రాజవ్వ, గంగారాం పాల్గొన్నారు.

నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో వ్యక్తి అదృశ్యం

వినాయక్‌నగర్, సెప్టెంబర్10: రైలులో ప్రయాణం చేస్తూ మార్గమధ్యంలో నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగిన ఒకరు అదృశ్యమైనట్లు రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి భీమవరం రైల్వే స్టేషన్‌లో కృష్ణమూర్తి (72) తన కుటుంబ సభ్యులతో కలిసి నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలులో షిర్డీకి బయల్దేరారు. ఈ నెల 9న అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ స్టేషన్‌లో రైలు ఆగగా కృష్ణమూర్తి దిగిపోయాడు. బాసర వరకు వెళ్లిన అనంతరం కుటుంబ సభ్యులు గమనించి నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రైల్వే పోలీసులు సదరు వ్యక్తి ఆచూకీ కోసం సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఎల్లమ్మగుట్ట కమాన్ నుంచి లోనికి వెళ్లినట్లు గుర్తించినా.. ఆచూకీ లభించలేదు. ఎవరికైనా ఆచూకీ లభిస్తే నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ లేదా 87126-58591 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని రైల్వే ఎస్సై సూచించారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

నమస్తేతెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి మంగళవారం జిల్లా కేంద్రంతోపాటు అన్ని పట్టణాలు, మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సాలూరలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నందిపేట్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, చందూర్‌లో..

వేల్పూర్‌లో ..

కల్లెడి గ్రామంలో ..

నవీపేట్ మండలం నాశేశ్వర్‌లో ..

ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

భీమ్‌గల్, సెప్టెంబర్ 10: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. మండలంలోని పురాణీపేట్ సుదర్శనరగర్ తండాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. అధికారులకు సూచనలు చేశారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌ను చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

కంఠేశ్వర్,సెప్టెంబర్ 10: పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన పోలీసు కమిషనరేట్‌లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్ సింగెనవార్‌తోపాటు జిల్లా అధికారులతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లు సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్‌తోపాటు బోధన్, ఆర్మూర్‌లో శోభాయాత్ర ఎవరైనా అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

పర్వతారోహకుడికి సన్మానం

పర్వతారోహకుడిని సన్మానిస్తున్న కలెక్టర్ హనుమంతు

సమావేశంలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత పర్వతాలను అధిరోహిస్తున్న ఆర్మూర్ మారుతిని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్ సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నవీపేట మండలం నాశేశ్వర్ గ్రామానికి చెందిన మారుతి గత నెలలో రష్యాలోని ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించాడని అన్నారు.

సంతకాల సేకరణ..

డిచ్‌పల్లి/శక్కర్‌నగర్, సెప్టెంబర్ 10 : ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, రద్దు చేసిన బస్సులను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి సంతకాలను సేకరించి ఆర్టీసీ ఎండీకి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అమూల్య, లలిత, శాంత, విజయ, భూలక్ష్మి, రజియ, షబానా, సుల్తానా పాల్గొన్నారు. లేబర్ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను కేంద్ర ప్రభుత్వం టెండర్ల ద్వారా ఇన్యూరెన్స్ కంపెనీలకు అప్పగింతను నిరిసిస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బోధన్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఆ సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశ్, నాయకులు తన్వీర్, లతీఫ్, మహేశ్, రాములు, నాగేశ్వర్, రాజేశ్వర్, నాగరాజు, గంగామణి, లక్ష్మి ఉన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

కోటగిరి, సెప్టెంబర్ 10: ఆంధ్ర, తెలంగాణలో వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంతోపాటు కార్యాలయాల్లో నాయకులతో కలిసి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, భూమన్న, రాజేశ్వరి, రజనీ, లింగం, సాయాగౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బోధన్/మాక్లూర్, సెప్టెంబర్ 10: వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సూచించారు. బోధన్ పట్టణం శ్రీ చక్రేశ్వర శివమందిరంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని, రాకాసీపేట్ భీముని గుట్ట, శక్కర్‌నగర్ రామ మందిరంలోని వినాయకులను మంగళవారం ఆయన సందర్శించారు. బోధన్ చక్రేశ్వర శివ మందిరంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, ఏఎంసీ చైర్‌పర్సన్ అంకు సంధ్యా దాము, సార్వజనిక్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కందుకాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు. మాక్లూర్ మండలంలోని తన స్వగ్రామం వెంకటాపూర్‌లో తాజా మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు దంపతులు వినాయకునికి పూజలు నిర్వహించారు. అనంతరం దాదన్నగారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

వినాయకుని వద్ద పూజలు చేస్తున్న తాజామాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు దంపతులు

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్10: రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య కోరారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలకులకు రైతుల కష్టం కనిపించడం లేదన్నారు. వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న రుణమాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాల్వలో పడి ఒకరి మృతి

మాక్లూర్, సెప్టెంబర్10: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గోపాయి రాజు (40) ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాజు సోమవారం రాత్రి 8గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. మంగళవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని చెరువు కాల్వలో మృతదేహం కనిపించింది. మద్యం మత్తులో కాల్వలో పడి ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతుడి తమ్ముడు గోపాయి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

చికెన్, మటన్ సెంటర్లకు నోటీసులు

నందిపేట్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని చికెన్, మటన్ సెంటర్ల యజమానులకు గ్రామ కార్యదర్శి నవీన్ మంగళవారం నోటీసులు అందజేశారు. మాంసం దుకాణాల వ్యర్థాలను గ్రామశివార్లలో పారేయడంతో ఈ ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో కార్యదర్శి స్పందించారు. దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేసేందుకు సహకరించాలని, లేదంటే జరిమానాలు విధించి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో చెత్తబండి తిప్పుతున్నామని ప్రతిఒక్కరూ చెత్తను అందులో వేయాలని కోరారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 17 మంది పై కేసు నమోదు

ఇద్దరికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 10: నగరంలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 17 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ వీరయ్య కౌన్సెలింగ్ నిర్వహించి, మంగళవారం కోర్టులో హాజరుపర్చగా మద్యం తాగి వాహనం నడిపిన 15 మంది వాహనదారులకు రూ.34 వేల జరిమానా విధించారు. మరో ఇద్దరు వాహనదారులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ టి.నారాయణ తెలిపారు.

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర్ టాటా మోటర్స్ వారి టాటా కర్వ్ కారును రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ రాజేందర్‌రెడ్డి, డీటీసీ దుర్గా ప్రమీల, షోరూం యజమాని నల్ల మహిపాల్ రెడ్డి, నల్ల జయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 10

సంక్షిప్తంగా..

- **పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి:** ధర్పల్లి, సెప్టెంబర్ 10 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. ఆయన మండలంలోని కేశారం గ్రామంలో మంగళవారం పర్యటించారు. పరిసరాలు, రోడ్లపై మురుగు, వర్షపునీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజూ డ్రైడే నిర్వహణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు మన దరి చేరవన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఇందిరానగర్ తండా, బెలియ తండా, కేశారం తండా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో బాలకృష్ణ పరిశీలించారు.
- **పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా మోజీరాం:** సిరికొండ, సెప్టెంబర్ 10 : పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా మోజీరాం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా పూసల శంకర్, కార్యదర్శిగా సంతోష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా స్వప్నను ఎన్నుకున్నారు.
- **విద్యార్థులకు టై, షూ అందజేత :** డిచ్‌పల్లి, సెప్టెంబర్ 10 : మండలంలోని అమృతాపూర్ పాఠశాలలోని విద్యార్థులకు హెడ్‌కానిస్టేబుల్ కూరపాటి కేశవులు పుట్టిన రోజు సందర్భంగా టై, షూ, సాక్స్‌లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు కృష్ణ, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.
- **రౌడీషీటర్ బైండోవర్ :** జక్రాన్‌పల్లి , సెప్టెంబర్ 10 : మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన నర్ర నవీన్ అనే రౌడీషీటర్‌ను మంగళవారం తహసీల్దార్ కిరణ్మయి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. గణపతి నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.
- **17న వినాయక నిమజ్జనం:** సుభాష్‌నగర్, సెప్టెంబర్ 10: ఇందూరు నగరంలో ఈ నెల 17న వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు సార్వజనిక్ గణేశ్ మండలి అధ్యక్షుడు బంటు గణేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ, శుక్రవారాలు పలు సందర్భాల్లో పండితుల సూచన మేరకు నిమజ్జనం చేసినట్లు పేర్కొన్నారు. నిర్వాహకులు శాంతియుతంగా గణేశ్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని సూచించారు.
- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం:** ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 10: నగరంలోని డి-1 సెక్షన్ పవర్‌హౌస్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు చెట్ల నరికివేతలో భాగంగా బూరుడుగల్లీ, లైన్‌గల్లీ, బడా బజార్, గురుద్వార, గాజులపేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నదని ఏడీఈ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.
- **గణేశ్ మండపాలకు ఉచితంగా మినరల్ వాటర్ :** కోటగిరి, సెప్టెంబర్ 10: వినాయక చవితి సందర్భంగా గణేశ్ మండపాల వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాత పైడి ఎల్లారెడ్డి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్ ద్వారా ఉచితంగా తాగునీటిని అందిస్తామని ప్లాంట్ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి అవసరాలు, వివాహాలు, శుభకార్యాలకు మాత్రం 20 లీటర్ల మినరల్ వాటర్ కేవలం 5 రూపాయలకు మాత్రమే అందించనున్నట్లు పేర్కొన్నారు.
- **రుద్రూర్ ఎస్సైకి సన్మానం:** రుద్రూర్ సెప్టెంబర్10: రుద్రూర్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సాయన్నను మండలంలోని సులేమాన్ నగర్ గ్రామస్తులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖాదర్, మజీద్ సదర్ షాదుల్, లతీష్, మైను, ఆరీఫ్, గౌస్, హబీబ్, హుస్సేన్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ దస్తగిరి పాల్గొన్నారు.
- **రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ:** రుద్రూర్, సెప్టెంబర్10: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఏఈవో వెంకటేశ్ రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. రేషన్ కార్డు లేని రైతులు, రుణమాఫీ కాని వారు తమ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు అందజేయాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు.
- **బీటీపీ నూతన కార్యవర్గం ఎన్నిక-** చందూర్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా చవాన్ రమేశ్, కార్యదర్శిగా డి రవి, బాధ్యులుగా యాకుబ్ ఆలీని ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్, ఎంఈవో నాగనాథ్, బీటీపీ జిల్లా అధ్యక్షుడు సాయిలు, స్వామి నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ఉపాధ్యాయులకు సన్మానం-** మోర్తాడ్, సెప్టెంబర్ 10: చౌట్‌పల్లి ఉన్నతపాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్ఎం, ఎంఈవో ఆంధ్రయ్య, ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ కమల, దేవిక, కవిత, విజయ, మునీర్, గణేశ్, సాయిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.
- **కొనసాగుతున్న విచారణ -** వేల్పూర్, సెప్టెంబర్ 10: పడిగెల్ సొసైటీలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో సంబంధిత అధికారులు విచారణ చేపడుతున్నారు. సొసైటీ ద్వారా రైతులు తీసుకున్న రుణాలు వివరాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. విషయంపై సొసైటీ కార్యదర్శిని వివరణ కోరగా సమాధానం ఇవ్వలేదు.
- **ఆరోగ్యశిబిరం -** మోర్తాడ్, సెప్టెంబర్ 10: చౌట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మోర్తాడ్‌లో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. 68 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు.
- **విద్యార్థులకు సామర్థ్యాల గుర్తింపు పరీక్ష-** మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 10: కమ్మర్‌పల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల్లో విద్యా ప్రగతి అంశాల పరిశీలనకు చేపట్టిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేకు సంబంధించిన ప్రారంభ పరీక్షను మంగళవారం నిర్వహించారు. 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఈపరీక్ష నిర్వహించగా ఎంఈవో ఆంధ్రయ్య, నోడల్‌అధికారి గంగాధర్ పరీక్షను పరిశీలించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే మాదిరి పరీక్ష నిర్వహించారు. ఎంఈవో రాజగంగారాం మాట్లాడుతూ నవంబర్‌లో న్యాస్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫైనల్ పరీక్షకు సంసిద్ధం చేయడానికి మూడు దఫాల్లో మోడల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
- **సభ్యత్వ నమోదు -** వినాయక్‌నగర్, సెప్టెంబర్10: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా.. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సభ్యత్వ నమోదులో ఇందూరు మొదటిస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, నాయకులు లోక భూపతి రెడ్డి, బద్దం లింగారెడ్డి, యెండల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **విగ్రహ ఏర్పాటుకు విరాళం-** బోధన్ రూరల్, సెప్టెంబర్ 10: సాలూర మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు దివంగత బుద్ధె రాజేశ్వర్ విగ్రహ ఏర్పాటుకు రజక సంఘం నాయకులు మంగళవారం పది వేల రూపాలయ విరాళం అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉన్నారు.
- **విద్యార్థులకు టై, బెల్ట్‌ల వితరణ -** మాక్లూర్, సెప్టెంబర్ 10: మండలంలోని చిన్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాజీ సర్పంచ్ పుప్పాల లక్ష్మీ గంగారెడ్డి మంగళవారం బెల్ట్, బ్యాడ్జ్, టైలు వితరణ చేశారు. హెచ్ఎం రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **సభ్యత్వ నమోదులో ఇందూరు ముందంజ-** వినాయక్‌నగర్, సెప్టెంబర్10: జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఇందూరు తెలంగాణలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, నాయకులు పాల్గొన్నారు.
- **20 ఏండ్ల అనంతరం గణేశ్ ఉత్సవాలు-** ఖలీల్‌వాడి(మోపాల్), సెప్టెంబర్ 10 : సిర్పూర్ గ్రామంలో ఉన్న కోటలో 20 ఏండ్ల తర్వాత గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకొన్నట్లు మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి తెలిపారు.
- **అన్నదానం** - బాల్కొండ, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో భారత్ స్నేహ యూత్ సభ్యులు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు యూత్ సభ్యులు తెలిపారు.
- **నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన-** రెంజల్, సెప్టెంబర్ 9: కందకుర్తి గోదావరిలో గణేశ్ నిమజ్జనం చేసే ప్రదేశాన్ని సోమవారం పరిశీలించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎంపీవో రఫీయుద్దీన్, కార్యదర్శి రాజేందర్ తదతరులు పాల్గొన్నారు.
- **ఎడపల్లి ఎంఈవోగా నాగనాథ్-** ఎడపల్లి, సెప్టెంబర్ 10: ఎంఈవో రామారావు ఉద్యోగ విరమణ పొందడంతో నూతన ఎంఈవోగా నాగనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సాయినాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు.
- **చందూర్‌లో సీసీ కెమెరా ఏర్పాటు-** చందూర్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన కూడలి వద్ద సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్ తన సొంత డబ్బులతో సీసీ కెమెరాను మంగళవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాను ఏర్పాటు చేసి, దీనిని వర్చ్ పోలీస్ స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబర్ సింగ్ , రాంరెడ్డి, ఎల్ రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివ